www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 30 జనవరి 2023

వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దుతాం..

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్

- యువత అభ్యున్నతికే యువగళం
- సైకో జాధురెడ్డి పాలనలో అరాచకాలు
- వైసిపి పాలనను ప్రజలు తరిమికొడతారు

శాంతిపురం పాదయాత్రలో మాట్లాతున్న నారా లోకేష్

ప్రజాశక్తి - రామకుప్పం, శాంతిపురం: రాష్ట్రంలో వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా తీర్చి దిద్దేందుకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్నివిధాల కషి చేస్తుందని ఆపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా 3వ రోజు కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండల పరిధిలోని చెల్దిగానిపల్లి గ్రామంలో వ్యవసాయంపై ఆయన రైతులతో ముఖాముఖిగా సమీక్షించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలపై ఏ కరువు పెట్టారు. దీంతో టిడిపి అధికారంలోకి రాగానే... రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, చిన్న సన్న కారు రైతులకు విరివిగా రుణాలు, సబ్సిడీలు అందిస్తామన్నారు. అదేవిధంగా రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్‌లు, గ్రీన్‌హౌంట్లు, తదితరాలు అందించి.. వ్యవసాయానికి చేయూత ఇస్తామన్నారు. పెట్టుబడి, ఎరువులు, విత్తనాల ఖర్చు పెరిగిందని..దీన్ని తగ్గిస్తే రైతుకు లాభసాటిగా ఉంటుందన్నారు. అదేవిధంగా సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టేందుకు రైతులకు సహకరిస్తామని పేర్కొన్నారు. రైతుల కోరిక మేరకు ఈ ప్రాంతంలో టమోటో ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటుతో పాటు, కోళ్ల పరిశ్రమ రైతులు, పట్టు పరిశ్రమ రైతులు, పాడి పరిశ్రమ రైతులను ఆదుకునేందుకు టిడిపి కషి చేస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా 630 కోట్లతో 90శాతం చేపట్టిన హంద్రీ నీవా కాలువ పనులు అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు లో 10శాతం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాగు,సాగు నీరు అందించి తీరుతామన్నారు. సిఎం జగన్‌రెడ్డి కుప్పం ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే కుప్పం అభివద్ధికి సహకరించాలన్నారు.

రాష్ట్ర యువత అభ్యున్నతికే యువగళం

రాష్ట్రంలో యువత సమస్యలు పరిష్కరించేందుకు యువగళం పాదయాత్ర ప్రారంభించామని, ఇందుకోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని నారా లోకేష్ పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు పండించిన పంటలకు సక్రమంగా గిట్టుబాటు ధర వైసిపి ప్రభుత్వం కల్పించలేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని ఏమయ్యాయని ప్రశ్నించారు. అరటి, బంగాళదుంప, పూలతోటలు, పట్టుపరిశ్రమ, తదితర ఉద్యనవన పంటలకు గిట్టుబాటు కల్పించాలని నారా లోకేష్‌కు రైతులు విన్నవించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరం కాలంలోనే తమ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రామకుప్పం మండలంలో ఏనుగుల పంట పొలాలను తొక్కి నాశనం చేస్తే గత టిడిపి ప్రభుత్వం నష్టపరిహారం అందించి అటవీ ప్రాంతంలో కాలువలు తవ్వకాలు, సోలార్ కంచె చేపట్టిందన్నారు. ఇప్పటి వైసిపి ప్రభుత్వం కనీసం ఏనుగులను మళ్లించేందుకు చర్యలు తీసుకోపోగా నష్టపరిహారం అందం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మచ్చలేని చరిత్ర తెలుగుదేశం పార్టీది అని, 16 నెలల జైలుకెళ్ళి వచ్చిన వ్యక్తి పలు కేసుల్లో ఏ వన్ ముద్దాయిగా ఉన్న వ్యక్తి జాదు రెడ్డి అన్నారు. ఆంధ్ర రాష్ట్రం నుంచి అమర రాజా, లులు, జాకీ, ఆదాని తదితర పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిందని అన్నారు. నిరుద్యోగ సమస్యలు పెరిగి యువత కడుపుమండి పోస్టులు పెడితే వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్న దుర్మార్గపు ప్రభుత్వం అన్నారు. టిడిపి ప్రభుత్వం హంద్రీనీవా కాలువ పనులు 90శాతం పూర్తి చేయగా మూడు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో 10 శాతం పనులు కూడా చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైతులకు కల్తీ వేరుశనగ విత్తనాలు ఇచ్చి రైతులను నష్ట ఊబిలోకి నట్టిన వైసీపీ ప్రభుత్వం రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఎంతోమంది ముఖ్యమంత్రి వచ్చారుగానీ ప్రతిపక్షాల గొంతు నొక్కి.. ప్రజలను పీడిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జాదు రెడ్డి అన్నారు. వైసిపి పాలనతో గడిచిన మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రం 30సంవత్సరాలు అభివద్ధిలో వెనక్కి పోయిందన్నారు. యువగళం.. మనగళం.. ప్రజాబలం అని లోకేష్ పిలుపునివ్వడంతో యువత కేరింతలతో హోరెత్తింది.

సంతలో రైతులతో మాట్లాడుతూ..

మెరుగైన వైద్యం అందుతోంది

జూనియర్ ఎన్‌టిఆర్

నారాయణ హాస్పిటల్ వద్ద నందమూరి ఫ్యామిలీ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మా అన్న తారకరత్నకు గుండెకి సంబంధించి నారాయణ హాస్పిటల్లో మెరుగైన వైద్యమే అందుతుందని జూనియర్ ఎన్టీఆర్ చెప్పారు. యువగళం నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభం రోజు సినీనటుడు నందమూరి తారకరత్న హార్ట్‌ఎటాక్‌కు గురైన విషయం తెలిసిందే. ఆయనను కుప్పం పీఈఎస్ మెడికల్ కాలేజీలో చికిత్సలు చేశారు. తారకరత్న ఆరోగ్యం విషమించడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని నారాయణ హదయాలయ హాస్పిటల్‌కి శనివారం తెల్లవారుజామున తరలించారు. శనివారం సాయంత్రం టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హాస్పిటల్ చేరుకుని చేస్తున్న చికిత్సల గురించి ఆరా తీశారు. వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదివారం జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్, నారా బ్రాహ్మణి తదితరులు హాస్పిటల్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆత్మబలంతోపాటు ఆయనకు అభిమానులు, తాత గారి ఆశీర్వాదం ఉందన్నారు. అన్న త్వరగా కోలుకొని, ఇదివరకు లాగా ఆనందంగా ఉండాలని ఆదేవుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. బెడ్‌పై ఉన్న తారకరత్నను వెళ్లి చూశానని తెలిపారు. వైద్యంకు ఆయన స్పందిస్తున్నారని వైద్యులు చెప్పారు.

తారకరత్న ఆర్యోగంపై ఆరా తీస్తున్న జూనియర్ ఎన్టీఆర్

చిత్తూరుకు ఓ ప్రత్యేక గుర్తింపు

నగర మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ

నగర కమిషరన్ అరుణ

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరుకు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నగర మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య పనులకు అత్యంత ప్రాధన్యత ఇవ్వడంతోపాటు నగర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నడిబోడ్డులోని గాంధీ విగ్రహం చుట్టూ సుందరీకరణ కోసం 36లక్షలు ఖర్చు చేసి గ్రీనరీ ఏర్పాటు చేశామన్నారు. అలాగే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 50 అడుగుల త్రివర్ణపథాకాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటికప్పుడు నగర పాలక సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ గృహ నిర్మాణం పారిశుధ్య పనులు, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజాశక్తికి ఇచ్చినప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రజాశక్తి: ఇంటింటా చెత్తసేకరణలో కొన్ని సమస్యల వచ్చాయి వాటిని ఎలా పరిష్కరిస్తున్నారు?

కమిషనర్: ఇంటింటా చెత్తసేకరణ కోసం ట్రైఆటోలను ఏర్పాటు చేయడం జరిగింది. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో 36ఆట్లో చెత్తసేకరణ జరుగుతోంది. చెత్త సేకరణ పన్ను ద్వారా ఆటో డ్రైవర్లకు జీతాలు, ఆటోల నిర్వహణ ఖర్చులు నగర పాలక సంస్థ భరించాల్సి ఉంది. చెత్తపన్ను వసూలు వందశాతం చేయలేకపోవడంతో ఇబ్బందులు వచ్చాయి. చెత్తపన్ను వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించడం జరిగింది.

ప్రజాశక్తి: జగనన్న కాలనీల నిర్మాణం ఎలా ఉంది...?

కమిషనర్: ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్న కాలనీల నిర్మాణాలు వేగవతం చేయాలని సంబంధిత గృహనిర్మాణ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. రోజూవారీ సమీక్షించుకుంటూ ముందుకు సాగుతున్నాం. లబ్దిదార్లకు అవసరమైన సహాయసహకారాలు అందించాలని ఆదేశించడం జరిగింది. గృహ నిర్మాణాలు జరుగుతున్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతోంది. ఇప్పటి వరకు గృహ నిర్మాణాలను ప్రారంభించని వారికి డ్వాక్రా సంఘాల్లో ఉన్న వారు ఆ సంఘం నుంచి ఆర్థికరుణం పొందే అవకాశముంది.

ప్రజాశక్తి: అంటువ్యాధులు ప్రబలకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతిరోజూ చెత్తసేకరణ చేపడుతున్నాం. అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ వార్డు వాలంటీర్ల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు ఫీవర్ సర్వే చేపడుతున్నాం. రోజు మార్చి రోజు ఫాగింగ్ యంత్రాల ద్వారా దోమల నివారణ కోసం ఫాగింగ్ చేస్తున్నాం. వార్డులో ఎవరైనా విషజ్వరాల భారినపడితే వెంటే సమాచారం ఇవ్వాలని ఆదేశించాడం జరిగింది.

ప్రజాశక్తి: తాగునీటి సమస్య తలెత్తకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

కమిషనర్: దాదాపు నగరంలో తాగునీటి సమస్య లేదు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫార చేయడం జరుగుతోంది. భూగర్భ జలాలు పెరగడంతో నగరంలోని దాదాపు 40బోర్ల ద్వారా నీటిసరఫరా చేయడం జరుగుతోంది. అలాగే అడవిపల్లి రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా చిత్తూరు నీటిని తరలించి ప్రతి ఇంటికి 24 గంటలు నీటిసౌకర్యం కల్పించేలా రూ30 కోట్లతో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం అమృత్ స్కీమ్ ద్వారా చేపడుతున్నాం.

ప్రజాశక్తి: పార్కుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు...?

కమిషనర్: కార్పొరేషన్ పరిధిలోని కట్టమంచి, గంగినేని చెరువుల పార్కులతో పాటు నగరంలోని కొన్నిప్రాంతాల్లో ఉన్న పార్కుల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. ఇటీవల గంగినేని పార్కులో చిన్న పిల్లల కోసం ఆధునీకరించం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశాము. కట్టమంచి చెరువు వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేయాల్సి ఉంది.

ప్రజాశక్తి: స్పందనలో వస్తున్న సమస్యలు పరిష్కారం చేస్తున్నారా...?

కమిషనర్: ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం వార్డు సచివాలయల్లో కూడా నిర్వహించాలని ఆదేశించాం. నగర పాలక సంస్థలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో వస్తున్న ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తక్షణం పరిష్కరించే సమస్యలను పరిష్కరిస్తున్నాం. అలాగే నగర పాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలంటే ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సాయపడాలి. పెడింగ్‌లో ఉన్న పాత బకాయిలపై ప్రత్యేక డ్రైవ్ ఇచ్చాం.

ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా సాగాలి

తేనెబండ హౌసింగ్ కాలనీ నిర్మాణాలను పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్లనిర్మాణ పనులు నిరంతరాయంగా, వేగంగా జరగాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ హౌసింగ్ అధికారులను, వార్డు అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. ఆదివారం ఉదయం కమిషనర్ నగరపరిధిలోని అనుపల్లి, తేనబండ హౌసింగ్ కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. అనుపల్లిలో వార్డుల వారీగా కేటాయించిన గహాలు, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి, అనుకున్న లక్ష్యంమేర ఎన్ని జరుగుతున్నాయి, వేగవంతం చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అన్న అంశాలపై హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా నిర్దేశించుకున్న ప్రకారం మార్చి 15కల్లా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం నిరంతరం లబ్ధిదారులు, మేస్త్రీలతో సమన్వయం చేసుకొని పనులు సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం కమిషనర్ తేనబండ లేఔట్ లో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి, అమినిటీ కార్యదర్శులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీధర్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పకడ్బందీగా డెంగీ నియంత్రణ చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో డెంగీ జ్వరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఆదివారం నగర కమిషనర్ నగరంలోని 37వ వార్డు పరిధిలో టీవీ నాయుడు వీధిలో పర్యటించారు. వార్డులో 8 సంవత్సరాల బాలుడికి డెంగీ జ్వరం నిర్ధారణ కావడంతో వారి ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో దోమల లార్వాలను గుర్తించి నాశనం చేయించారు. దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వారికిఅవగాహన కల్పించారు. అనంతరం ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. డెంగీ జ్వరాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని, కరపత్రాల ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడం, ఫీవర్ సర్వే పక్కాగా చేయాలన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఖాళీ స్థలాల్లో సత్వరం శు భ్రతా చర్యలు చేయించాలన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్, కాలువల్లో మలాథియాన్ పిచికారి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక రాములవారి గుడివీధిలోని జైన్‌ప్రార్థనా మందిరంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటివైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అరవిందో కంటి ఆసుపత్రి నిపుణులు 155మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఆపరేషన్లకు 56మందిని ఎంపిక చేశారు. ఆపరేషన్లకు ఎంపికైె వారికి ఉచిత భోజనం, రవాణా సౌకర్యంతో ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు జైన్‌సంఘం ప్రతినిధి సుభాష్‌జైన్ తెలిపారు.



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

డ్రిప్ కోసం ఆర్‌బికెలో నమోదు చేసుకోవాలి

జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు

స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ వైస్ ఛైర్మన్ ధనంజయరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

డ్రిప్ పరికరాలు అవసరమైన రైతులు సంబంధిత రైతుభరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీ వైస్‌చైర్మన్, జిల్లా పరిషత్ 3వ స్థాయి సంఘ వ్యవసాయ స్థాయి సంఘం చైర్మన్ ధనంజయ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్‌పర్సన్, 6వ స్థాయి సంఘ ఛైర్ పర్సన్ రమ్య, తవణం పల్లి జడ్పీటీసీ సభ్యులు, 5వస్థాయి సంఘం చైర్ పర్సన్ సిఆర్.భారతితో కలసి మూడవ, ఐదు, ఆరు స్థాయి సంఘ సమావేశాలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ, వ్యవసాయ భూసంరక్షణ, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిసాగు, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యాన, అటవీ శాఖ, సామాజిక వన విభాగం, స్త్రీ శిశు సంక్షేమ అభివద్ధి, దుర్గాబాయి మహిళా శిశువికాస్, షెడ్యూల్ కులాలు సేవాసహకార, షెడ్యూల్ కులాల సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమ, వెనుకబడిన తరగతుల సహకార, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, మైనార్టీల ఆర్థిక సంస్థ ఏపీఈడబ్ల్యూ ఐడీసీ శాఖల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీ వైస్‌చైర్మన్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి పెద్దపేట వేస్తున్నారని, ప్రతి రెండు వేల మంది జనాభాకు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు వంటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా ద్వారా సంవత్సరానికి 13,500రైతులు ఖాతాలకు జమ చేయడంతో పాటు రైతులకు వైయస్సార్ సున్న వడ్డీ పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి రైతులకు సంబంధిత రైతు భరోసా కేంద్రాల ద్వారా పలు సేవలు పొందవచ్చునని, బిందు సేద్యానికి సంబంధించి అవసరమైన పరికరాలను సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని అన్నారు. వైస్ చైర్‌పర్సన్ రమ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తవణంపల్లి జడ్పిటిసి మరియు ఐదవ స్థాయి సంఘ స్త్రీ శిశుసంక్షేమ స్థాయి సంఘ చైర్పర్సన్ భారతి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగకుండా చూడాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, జడ్పిటిసిలు ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ తప్పనిసరి: జడ్పీ ఛైర్మన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులను మార్చి 31లోగా పూర్తి చేయాలని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డితో కలసి జిల్లా ప్రజాపరిషత్ సమావేశం హాల్‌లో నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనులను మార్చి 31వ తేదీలోగా పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. 2022-2023 సంవత్సరంలో ఇంతవరకు విడుదల చేసిన నిధులను దష్టి ఉంచుకొని, 2022 - 2023 సంవత్సరపు సవరించిన అంచనా, 2023-2024 ఆర్థిక సంవత్సరపు అంచనాలో రాబడులు, ఖర్చులు పొందుపరిచినట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, పిడి డిఆర్డిఏ, పిడి డ్వామా, గహనిర్మాణం, విద్య, వైద్య, పౌరసరఫరాలు శాఖలలో సాధించిన ప్రగతి, ఇంకా సాధించాల్సిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ప్రభుత్వం ప్రధాని ఇస్తున్న గ్రామ,వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లు, డిజిటల్ లైబ్రరీలు, బిఎంసియులు నిర్మాణాలు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 1027 గ్రామసచివాలయాలకు గాను ఇప్పటివరకు 558 గ్రామ సచివాలయ భవనాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 448 వివిధదశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా జిల్లాలో 7 లక్షల 76 వేల గహాలకు తాగునీటి కొళాయిలు అందజేయడం జరిగిందని, 2019 నుండి ఇప్పటివరకు 38 శాతం గహాలకు తాగునీటి కుళాయిలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని, ఉపాధి కూలీల కనీసవేతనం రూ.300లకు పెంచాలని ప్రతిపాదనలను కేంద్ర కమిటీ సభ్యులకు నివేదిక ఇవ్వడం జరిగిందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

రోబోటెక్‌లో బృందావన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తమిళనాడు వేలూరు విట్ కళాశాల్లో నిర్వహించి రోబోటెక్ 2023 సైన్సు ఎగ్జిబిషన్‌లో చిత్తూరు నగరానికి చెందిన బృందావన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 44మంది పాల్గొన్నారు. బృందావన్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన రోబోటెక్ సైన్సు నమూనాలు పలువురిని ఆకట్టుకున్నాయి. 21మంది విద్యార్థుల నమూనాలు బహుమతులు ప్రశంసాపత్రాలు సాధించిన్నట్లు బృందావన్ స్కూల్ కరెస్పాండెంట్ శైలజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోబోటెక్ సైన్సు నమూనాల ప్రదర్శన విద్యార్థులోని సృజనాత్మకశక్తిని వెలికితీసేందుకు ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. విద్యార్థులను కరెస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

అవార్డులు అందుకున్న బృందావన్ స్కూల్ విద్యార్థులు

నేడు జగనన్న చేదోడు నిధులు విడుదల

జిల్లాలో 9,477 మందికి లబ్ధి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 3వ విడత జగనన్న చేదోడు పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి సోమవారం ఉదయం 11 గంటలకు పల్నాడు జిల్లా వినుకొండ నుండి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన రజక, టైలర్లు, నాయీ బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి 5 సంవత్సరాల్లో రూ.50వేలు అందించే లక్ష్యంలో భాగంగా 3వ విడత కింద రూ.10వేలు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో వీక్షించేందుకు జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమావేశంకు జిల్లాకు చెందిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.నారాయణస్వామి, రాష్ట్ర అటవీవిద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్రపర్యాటక, సాంస్కతిక, యువజనా భివద్ధి శాఖ మంత్రి ఆర్‌కె.రోజా ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొంటారని తెలిపారు. ఈపథకం ద్వారా జిల్లాలోని 6,515 మంది టైలర్లకు రూ.651.50 లక్షలు, 1,753 మంది రజకులకు రూ.175.30 లక్షలు, 1,209 మంది నాయీబ్రాహ్మణులకు రూ.120.90 లక్షలు మొత్తం 9,477 మందికి రూ.9.47 కోట్లు లబ్ధి చేకూరనుందని తెలిపారు. జిల్లాలో జగనన్న చేదోడు పథకం ద్వారా 2020-21 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడతగా 8,306 మందికి రూ.8.31కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో రెండవ విడతగా 8,226 మందికి రూ.8.23 కోట్లు లబ్ది చేకూరిందని కలెక్టర్ తెలిపారు.

నేడు నగరపాలక కార్యాలయంలో 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం (30.01.2023) ఉదయం 10.30గంటల నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరుకావాలని అన్నారు. అన్ని వార్డు సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్ సెంటర్ నెంబర్ 08572- 232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక డ్రైవర్ అసోసియేషన్ భవన్‌లో చిత్తూరు జిల్లా ప్రభుత్వ జిల్లా డ్రైవర్ల సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు పన్నీర్ సెల్వం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్రఅధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న డ్రైవర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖఆధారిత యాప్ వల్ల ప్రభుత్వ డ్రైవర్లు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న డ్రైవర్లు నెలనెలా జీతాలు అందకపోగా బడ్జెట్ పేరుతో జీతాలు చెల్లించక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వవిధుల్లో సమయపాలనకు మించి పనిచేస్తున్న ప్రభుత్వ డ్రైవర్లకు ముఖాదారిత హాజరు నమోదును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రకార్యదర్శి నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పన్నీర్ సెల్వం

బోరు మోటారు అపహరణ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని గొల్లచీమలపల్లి పంచాయతీలో వెంకటరత్నమ్మ నూతనంగా బోరుబావి ఏర్పాటు చేశారు. విద్యుత్ కనెక్షన్ కొత్తగా తీసుకొని బోరు మోటారు అమర్చారు. శనివారం రాత్రి బోరు స్టార్టర్ దొంగతనానికి గురైనట్లు గుర్తించారు. ఎస్సై వెంకట నరసింహులుకు ఫిర్యాదు చేశారు. పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మనోహర్‌నాయుడికి నేతల పరామర్శ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పాచిగుంట మనోహర్‌నాయుడుని తూగుండ్రం గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నేతలు పరామర్శించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మనోహర్ నాయుడు చిత్తూరులోని అమ్మ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం పార్లమెంట్ టీడీపీ టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి జీవరత్నం, తూగుండ్రం గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షుడు నీరజాక్షులురెడ్డి, గ్రామ కమిటీ టీడీపీ ఉపాధ్యక్షుడు శేఖర్‌శెట్టి, నేతలు రాఘవేంద్ర, కమల్, దినేష్, సురేష్ పాల్గొన్నారు.

నేడు మూడు ద్విచక్ర వాహనాలు వేలం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న మూడు ద్విచక్రవాహనాలకు వేలం వేస్తున్నట్లు ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు. వేలంలో పాల్గొనదలిచిన వారు ముందుగా ధరావతు చెల్లించాలని కోరారు.

ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవం

ప్రజాశక్తి-పలమనేరు: కళామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కార్యాలయంలో త్యాగరాజ ఆరాధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జాయినింగ్ ద డాట్స్ సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాజు కీర్తనలను ఆలపించి శ్రోతలను అలరించారు. గాత్రం – సాయి తేజస్ చంద్రశేఖర్, మృదంగం జి.ఎస్.నాగరాజు, సుమనా చంద్రదేఖర్, వయోలిన్ అర్జున్ దినకర్ ప్రదర్శించారు. కార్యక్రమంలో పుష్ప, ధనంజయ, రాఘవేంద్ర, వాణి, లక్ష్మీకాంత్, మాధవరెడ్డి, తులసీనాథంనాయుడు, శ్రీపురం సీతారామయ్య శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి వైద్యసేవలు

ప్రజాశక్తి-పలమనేరు: లయన్స్ క్లబ్ ఆఫ్ పలమనేరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఎల్.సి.పి ట్రస్ట్, పి.ఈ.ఎస్ కుప్పం వారి ఆధ్వర్యంలో, భోగనాథం నాగరాజ్‌గుప్తా జ్ఞాపకార్థం, ఆయన మనవళ్లు, మనవరాళ్ల సహకారంతో పలమనేరు లయన్స్ సేవా కేంద్రంలో ఉచిత కంటి చికిత్సా శిబిరం ఆదివారం నిర్వహించారు. కంటి సమస్యలు కలిగిన వారికి, పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు అందించారు. సుమారు 125 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయడంతోపాటు 3 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించిన నాగరాజుగుప్తా వారసులకు, సుధీర్ కుమార్‌లకు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సుధీర్ కుమార్ , పీఈఎస్ హాస్పిటల్ సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

దస్తగీర్ షేక్‌కు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు, ఏరియా ఆసుపత్రి వైస్ ఛైర్మన్ ముజ్జు తండ్రి దస్తగీర్ షేక్ అనారోగ్యంతో భాధ పడుతూ ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎన్. వెంకటే గౌడ దస్తగీర్‌షేక్ భౌతికకాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రహల్లాద, గంగమ్మ గుడి ఛైర్మన్ నరేష్ తో పాటు ముస్లిం మైనార్టీ నాయకులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డిచిన్నప్పనాయుడి మృతి తీరనిలోటు



ప్రజాశక్తి-రొంపిచెర్ల: వైసీపీ నాయకుడు రెడ్డిచిన్నప్పనాయుడు మృతి పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంత్రి ఆదివారం రొంపిచెర్ల మండలంలోని దద్దాలవారి పల్లి లో జరిగిన రెడ్డి చిన్నప్ప నాయుడు కర్మక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడ్డి చిన్నప్ప నాయుడు రాజకీయాలలో తనకు పెద్ద అండగా ఉన్నారని తెలిపారు. ఆయన లేకపోవడం తనకు పార్టీకి పెద్ద లోటు అన్నారు. మృతుని కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. జడ్పిటిసి రెడ్డీశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సలీంబాషా, సర్పంచులు ఇబ్రహీం ఖాన్,నాగిరెడ్డి, నాయకులు సురేంద్ర నాయుడు, కరీముల్లా, లక్ష్మయ్య, చిన్న నాగరాజ పాల్గొన్నారు.

గంటా మోహన్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఎస్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గంటా మోహన్ తల్లి కమలమ్మ (65) ఆదివారం మృతిచెందారు. బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం గ్రామంలో సోమవారం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ఆమె మృతికి ఫోన్‌లో పరామర్శించారు.

అక్రమం .. ఇష్టారాజ్యం..!

- విచ్చలవిడిగా ఇటుకల బట్టీలు
- అనుమతులు లేకుండానే మట్టి సేకరణ
- వాల్టా చట్టం దుర్వినియోగం
- పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

ప్రజాశక్తి -పాలసముద్రం: తమిళనాడు సరిహద్దుల్లో ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు ఏర్పటవుతూ అక్రమ వ్యాపారాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నా పట్టించుకోవాల్సిన అధికారులు నిమ్మకుండిపోవడంతో అక్రమార్కులు తమ వ్యాపారాలను విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. పాలసముద్రం మండలం పరిధిలోని పచ్చని చెట్లు సైతం ఖాళీ అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలో అక్రమ ఇటుక బట్టీల సామ్రాజ్యం అధికంగా ఉంటోంది. ప్రధానంగా తమిళనాడు సరిహద్దులో దీనబంధపురం, బాలకష్టాపురం, సింహరాశిపురం, తిరుమలరాజుపురం, శ్రీ బొమ్మరాజపురం చెరువుల్లో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా భారీగా ఇటుకల బట్టీలు ఏర్పాటు చేసుకుని చెరువు మట్టిని కొల్లగొడుతున్నారు. తమిళనాడులో ఇటుకలు తయారు చేయాలంటే చెరువు మట్టి కావాలి.. అనుమతి లేకుండా మట్టిని తీస్తే తమిళనాడు రాష్ట్రం వారిపై కేసులు పెడుతుంది. దీంతో పాలసముద్రం మండలం తమిళనాడు సరిహద్దులో ఉన్నందున విచ్చలవిడిగా చెరువులో మట్టిని తీసుకుని ఇటుకలు తయారీ చేసి ట్రాక్టర్లో ఇటుకలను తీసుకెళ్లి తమిళనాడులో కాల్చుకుంటున్నారు. కొంతమంది మండల పరిధిలో అనుమతి లేకుండా ఇటుకలు కోస్తూ లక్షలాది రూపాయలు లాభాలు పొందుతున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతులు పొందాలని నిబంధనలను గాలికి వదిలేసి ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. తయారీ కోసం చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లోని ఉన్న పెద్ద చెట్లను నరికి కలపను ఇటుక బట్టీలు తయారు చేస్తున్నారు. అలాగే వ్యవసాయ పొలాల్లో ఉన్న మొక్కలను కూడా కూలీలు పెట్టి నరికేస్తూ వాటిని ట్రాక్టర్ల ద్వారా ఇసుక బట్టీలకు తరలిస్తూ ఇటుకలను కాల్చుతున్నారు. దీంతో పచ్చని చెట్లు కాలి బూడిదవుతున్నాయి. మండల కేంద్రంలో ఉన్న రోడ్డుపై ట్రాక్టర్ల ద్వారా కలపలను తీసుకొని వెళుతున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకునే వారు లేరని మండల ప్రజలు వాపోతున్నారు. దీంతో అక్రమాలకు ఇష్టం వచ్చినట్లు పచ్చనిచెట్లు నరికిస్తూ పర్యావరణానికి పెనుముప్పు కలిగిస్తున్నారు. అటవీశాఖ అధికారులు ఇటుక బట్టీల వద్దకు వెళ్లి మామూలు అందుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సింహరాజపురం, దీనబంధపురం తమిళనాడు వాసులు ఎక్కువగా వచ్చి అక్రమంగా చెరువులో జేసీబీతో మట్టి తీసుకొచ్చి ఇటుక బట్టీలు వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇటుక బట్టీలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

మండల పరిధిలోని ఉన్న చెరువుల్లో అనుమతి లేకుండా మట్టిని తీయరాదు. అక్రమంగా ఇటుక బట్టీల వద్దకు చెరువు మట్టిని తరలిస్తే జేసీబీ, ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం.

- బాబు,తహాశీల్దారు,

అంతర్జాతీయ కరాటే జూనియర్ విజేతగా హేత్విక్‌రాజ్

ప్రజాశక్తి-కుప్పం: అంతర్జాతీయ జూనియర్ కరాటే 2022-23 పోటీలలో హేత్విక్‌రాజ్, గుణశేఖర్‌లు అత్యున్నత ప్రతిభ కనబరిచి విజయాన్ని సొంతం చేసుకున్నారని కుప్పం ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్ కరస్పాండెంట్ శశికళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాలో జరిగిన ఆల్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్లో చదువుతున్న 4వ తరగతి విద్యార్థి హేత్విక్ రాజ్ కు మొదటి బహుమతి పొందగా.. ఆరో తరగతి విద్యార్థి గుణశేఖర్‌కు మూడో బహుమతి కైవసం చేసుకున్నారన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో, కో-కరికులం ఆక్టివిటీస్ లో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పాఠశాల కరాటే మాస్టర్ రాజును పాఠశాల ఛైర్మన్ డాక్టర్ రూప్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమాచారి లు అభినందించారు. పాఠశాల కరాటే మాస్టర్ రాజు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాలో అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్‌లో సుమారు 1500 మంది పాల్గొన్నారని, అందులో అత్యంత ప్రతిభ కనబరిచిన హేత్విక్ రాజ్, గుణశేఖర్ లకు బహుమతులు వచ్చాయన్నారు. విజేతలకు ట్రోఫీలతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారని తెలిపారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఆదివారం రాజపేట రోడ్డు సమీపంలో లోకేష్ పాదయాత్రలో ెలుగుదేశం మండల అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి ధరణి, సర్పంచ్ కోక జయప్రకాష్‌నాయుడు, ప్రవీన్ కలసి పాదయాత్రకు మద్దతు తెలిపారు. లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని బంగారుపాళ్యంలో ఆదివారం కార్యకర్తల సమావేశం లో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ మూడో తేదీ మండలంలోని పాదయాత్ర కార్యక్రమాలు చేపడుతారని మొగిలి నుంచి మండల సరిహద్దు వరకు ఏర్పాట్లు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు విన్నవించారు. కార్యక్రమంలో మండలంలోని కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర పనులు బైరెడ్డిపల్లిలో ముమ్మరం

ప్రజాశక్తి, బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో మంగళవారం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ అడుగుపెడుతున్న సందర్భంగా స్థానిక మండల టీడీపీ అధ్యక్షులు కిషోర్ గౌడు, కార్యదర్శి సుబ్బన్న ఆధ్వర్యంలో కైగల్ నుంచి సాకేఊరు వరకు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆదివారం బైరెడ్డిపల్లి ఫారెస్ట్ చెక్‌పోస్టు, సుబ్బన్న కాంప్లెక్స్, బైరెడ్డిపల్లి నాలుగురోడ్ల కూడలి, యువగళం జెండాలతో పసుపుమయం చేశారు.

ఆర్కేఎస్సార్ ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-కార్వేటినగరం: కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ మాదిరి పరీక్షలను ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష నిర్వాహకులు జయానంద మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం నిర్వహించే ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ స్కాలర్షిప్ కోసం వచ్చే ఫిబ్రవరి 5వ తేదీ నిర్వహించే పరీక్షలపై 8వ తరగతి విద్యార్థులకు అవగాహన కోసం స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మోడల్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలకు వెదురుకుప్పం మండలంలోని పచ్చికాపల్ల ం ఉన్నత పాఠశాల, పాలసముద్రం మండలంలో ఎస్ఆర్ కండ్రిగ ఉన్నత పాఠశాల, కార్వేటినగరంలోని ఆర్కేఎస్సార్, బాలికల ఉన్నత పాఠశాల, ఆర్కేవీబీపేట, డీఎం పురం, పాదిరికుప్పం ఉన్నత పాఠశాలలతో పాటు డైట్ ఆదర్శ యూపీ పాఠశాలలోని విద్యార్థులు 93 మంది హాజరై పరీక్షలు రాసి తన సామర్థ్యాలను తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా మాధవరెడ్డి, జగదీష్, వేమయ్య, ఈశ్వరి, పూర్ణిమ వ్యవహరించారు.

కరాటే పోటీల్లో గ్రీన్ వ్యాలీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రామకుప్పం: తమిళనాడు రాష్ట్రం వేలూరు లో జరిగిన కరాటే పోటీల్లో రామకుప్పం మండలంలోని గ్రీన్ వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రతిభ సాధించినట్లు ఇన్చార్జి కరస్పాండెంట్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న పవన్ కళ్యాణ్ ప్రథమ బహుమతి, దర్శత్ ద్వితీయ బహుమతి, చరణ్ తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ బహుమతులను ఆల్ ఇండియా చీఫ్ మాస్టర్ కియాచో రమేష్ చేతుల మీదుగా ప్రదానం చేశారన్నారు. విద్యార్థుల ప్రతిభకు పాఠశాల ఉపాధ్యాయులు నందిని ప్రియ, కరాటే కోచ్, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా అభినందనలు తెలియజేశారు.

యువతతోనే భారతదేశ భవిష్యత్తు

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఆదివారం డి నోటిఫైడ్, నోమాడిక్ అండ్ సెమి నోమాడిక్ కమ్యూనిటీస్, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మెంబర్ తురక నరసింహా సందర్శించి, పబ్లిక్ పాలసీ అండ్ యంత్రపాలజీ విద్యార్థులతో చర్చా గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని, భిన్నత్వంలో ఏకత్వ ప్రత్యేకతని రాబోయే తరాలకు అందించే దిశగా పయనించాలని కోరారు. కాబోయే సివిల్ సర్వెంట్స్ సమాజానికి అంకిత భావంతో, నిస్వార్ధ సేవలు అందించాలని పిలుపునిచ్చారు. వివిధ విభాగాధిపతులతో సమావేశమై మహిళా సాధికారతకు, ముఖ్యంగా ముఖ్య గ్రామీణ మహిళాభివద్ధికి వివిధ విభాగాలు చేపడుతున్నటువంటి కార్యకలాపాలను చర్చించి, కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి అనేక పథకాలను సద్వినియోగం చేసుకుంటూ , మహిళ సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ చిన్నయ్య, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని , డీన్లు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పలమనేరు త్రినేత్ర పిరమిడ్ మాస్టర్ అరుణ పేర్కొన్నారు. స్థానిక త్రినేత్ర పిరమిడ్ ధ్యాన మందిరంలో ఆదివారం త్రినేత్ర పిరమిడ్ ధ్యానంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ అరుణ మాట్లాడుతూ అందరూ ధ్యానం చేయడానికి అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు మదన సుబ్రహ్మణ్యం, పురుషోత్తంశెట్టి, గిరి వర్మ, సుజాత, జ్ఞాన విద్యార్థులు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నాగరాజు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం అల్లెమడుగు తుపాన్ సెంటర్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 150 మంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. వైద్యులు ఉచితంగా మందులు, సలహాలు, సూచనలు అందజేశారు. ఎంజీఎం వైద్యులు, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు వీసీ వెంకటయ్య, పాత్రికేయుడు వెంకట్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చర్చికి ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్ : యువ సంఘ సేవకుడు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి మరోసారి తన దాతత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం జింగిలిపాళెంలో ఉన్న చర్చికి కలవగుంట భరత్‌రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏడు ఫ్యాన్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కలవగుంట భరత్ రెడ్డికి కతజ్ఞతలు తెలియచేశారు. దాత సేవా గుణాన్ని కొనియాడారు. భరత్‌రెడ్డి యూత్ బాలాజీ రెడ్డి, వంశీ, వినయ్, మునిరెడ్డితో ఈ సహాయాన్ని చర్చకు అందించారు. కార్యక్రమంలో మాధురి, సబిత, ఈస్టర్, డానియల్, శామ్యూల్, రాజమ్మ, హరీష్, సుబ్బయ్య, సిపురా, రాహిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఘన సత్కారం

ప్రజాశక్తి-పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఇంటికి విచ్చేసిన డిప్యూటీ సీఎం కే నారాయణస్వామిని, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి స్వాగతించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు కలిసి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పోలంరెడ్డి, శేఖర్‌రెడ్డి, రఘునాయుడు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

నూతన మండల కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-కోట: యూటీఎఫ్ ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు మండలశాఖ మండల కౌన్సిల్ సమావేశంలో నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు కోటేశ్వరరావు, జిల్లా నాయకులు శేషులు, దట్టం గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం తోటపల్లి గూడూరు నూతన మండల కౌన్సిల్ సమావేశంలో మండల ప్రధాన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షులుగా అక్రమ్ బాషా, అధ్యక్షులుగా జీవీ సుబ్బారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా సీ హెచ్ ఫణి కుమార్, అసోసియేట్ అధ్యక్షురాలు సీహెచ్ జసింత, ప్రధాన కార్యదర్శిగా వి.భాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా మారుతి కుమార్, మహిళా కార్యదర్శిగా ఎస్.లలితలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సుబ్బరాయుడు, దయాకర్, ఎన్నికల అధికారి షాజిదా బేగం, పరిశీలకులు ఎన్. మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

కేబీఆర్‌పురంలో పైపులైన్ల ఏర్పాటు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కేబీఆర్‌పురం గ్రామ పంచాయతీలో సచివాలయం వెనుక భాగం జగనన్న లేఔట్‌లో పైప్‌లైన్ సుమారు 120 మీటర్లు తవ్వించి వేయించారు. ఆర్కే రోజా సహకారంతో పైపులైను ఏర్పాటు చేశామని సర్పంచి జానకి సుబ్రహ్మణ్యం, తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నా లోకనాథం తెలిపారు. అనంతరం గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తున్న అన్నా లోకనాధాన్ని యువతతోపాటు గ్రామస్థులు పూలమాలతో సత్కరించారు.

ఘనంగా గ్రీన్ డెవలపర్స్ హోమ్ వార్షిక వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): న్యూ బాలాజీ కాలనీలోని గ్రీన్ డెవలపర్స్ హోమ్‌లో ఆ సంస్థ 11వ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ డిఫెన్స్ అధికారి భాస్కర్ రెడ్డి, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, రిటైర్డ్ సీఆర్పీఎఫ్ అధికారి జ్యోతి, రిటైర్డ్ సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ నన్నాయాచార్యులు, రిటైర్డ్ ప్రిన్సిపల్ బ్రహ్మానందం ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గ్రీన్ డెవలపర్స్ హోమ్ వ్యవస్థాపక డైరెక్టర్ రమేష్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో ప్లాట్లను అందించి వారి సొంతింటి కల సాకారం చేస్తున్నామన్నారు. 2011లో స్థాపించిన తమ సంస్థ ద్వారా ఇప్పటికే 10 వెంచర్లను విజయవంతంగా నిర్వహించామన్నారు. రూ.6 నుంచి రూ.20 లక్షలకు ప్లాట్ విక్రయిస్తున్నామని, మధ్యతరగతి వారికి సైతం సొంతంగా ఇళ్ల నిర్మించుకోవడానికి నెలనెలా వాయిదాల పద్ధతిలో సొమ్ము చెల్లించుకునే సౌలభ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7075966533ని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ సేల్స్ మేనేజర్లు లీలాప్రసాద్, వివేక్, హెచ్‌ఆర్ జీఎం రాము, రూప పాల్గొన్నారు.

సీనియర్ సైంటిస్ట్ అవార్డు

ప్రజాశక్తి-క్యాంపస్: మైక్రోబయాలజిస్ట్స్ సొసైటీ ఇండియా నాగ్‌పూర్‌లోని మొహదులాలోని తయవాడే కళాశాలలో జనవరి 22-24 వరకు " బయోటెక్నాలజీ ఫర్ బెటర్ టుమారో " అనే అంశంపై 1వ జాతీయ సదస్సును నిర్వహించింది. వివిధ క్యాటగిరీలలో జాతీయ స్థాయిలో అవార్డులను బహుకరించింది. ఇందులో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అప్లైడ్ మైక్రోబయాలజీ విభాగం నందు ఆచార్య .పి.సువర్ణలతాదేవికి ఆమె పరిశోధనా కృషికి మన రాష్ట్రం నుంచి సీనియర్ సైంటిస్ట్ అవార్డును ప్రదానం చేసింది.

నేటి నుంచి ఎస్వీయూ తెలుగు విభాగంలో వర్క్ షాప్

ప్రజాశక్తి-క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో సోమవారం నుంచి ఫిబ్రవరి మూడో తేదీవరకు వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ తెలిపారు. మైసూరులోని భారతీయ భాషల అధ్యయన కేంద్రం (సి ఐ ఐ ఎల్) ఆర్థిక సౌజన్యంతో ఈ వర్క్ షాప్ చేపట్టార అని వెల్లడించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పరిశోధకులు ప్రతినిధులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ కె రాజారెడ్డి హాజరుకానున్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, CHITTOOR.
(in the matter of deceased, B. Sukanya)
S.O.P.No. 11 of 2022
1. C. Prasad, 2. Minor C. Leenisha, 3. Minor C. Rishika, Minors 2 & 3 are represented by their father C. Prasad as natural Guarden ...Petitioners
V/s
B. Eswari, ...Respondent
NOTICE
Please take notice that the petitioner C. Prasad, Minor C. Leenisha and Minor C. Rishika, have filed above S.O.P. who are legal heirs of deceased B. Sukanya to avail death benefits, gratuity and pension of deceased B.Sukanya on behalf of the minors who are in care and custody of 1st petitioner and the above petition is posted to 20-02-2023. If anybody have objection please be present on the said date before the said court at 10-30 A.M. either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided as prayed by the petitioners in the above petition.
Hearing date: 20-02-2023
M.DAMODARAM
Advocate, Chittoor. Cell No.9440221693

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S. No. 254 of 2022
Between
M.Sudarsan Reddy ...Plaintiff
And
B.Prasad ...Defendant
To
B.PRASAD, S/o B.Munaswamy, Thurupupalli HW,Chintapenta, Penumur Mandal,Chittoor Dt, Working as Post Man,Head Post office, Chittoor,Chittoor Dist
NOTICE
Please take notice that the above suit is posted for your apperance before the Ist Addl.Junior Civil Judges Court, Chittoor on 08-02-2023 at 10-30 A.M. If you failed to apper on that day the matter will be decided exparte.
Sd/- G.VENKATAPATHI NAIDU
Advocate for the Plaintiff